జహీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

సంగారెడ్డి : ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హరీశ్‌రావు పుట్టినరోజు కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సంగారెడ్డి : రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న డీసీసీబీ వైస్ చైర్మన్ మాణిక్యమ్

మునిపల్లి : ఆస్ట్రేలియా సిడ్నీలో మాజీ మంత్రి హరీశ్‌రావు పుట్టినరోజు కేక్ కట్‌చేస్తున్న మునిపల్లి మాజీ జడ్పీటీసీ మీనాక్షిసాయికుమార్ దంపతులు

హత్నూర : దౌల్తాబాద్ తెలంగాణ తల్లి చౌరస్తావద్ద కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

కోహీర్: హరీశ్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న పీఏసీఎస్ చైర్మన్ స్రవంతిరెడ్డి

సంగారెడ్డి : శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

ఆర్సీపురంలో పేదలకు భోజనం అందజేస్తున్న బీఆర్ఎస్ యువ నాయకుడు క్రాంతి, పరమేశ్



ఝరాసంగం : కేతకీ సంగమేశ్వరాలయంలో హరీశ్‌రావు పేరుమీద పూజలు చేస్తున్న అధ్యక్షుడు వెంకటేశం, పార్టీ శ్రేణులు

హ్యాపీ బర్త్‌డే ..

పటాన్‌చెరు సర్కార్ దవాఖానలో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదర్శరెడ్డి, కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్ , నేతలు

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పుట్టిన రోజు పురస్కరించుకొని మంగళ వారం జిల్లా వ్యాప్తంగా బీఆర్ ఎస్ శ్రేణులు కేక్‌లు కట్ చేశారు. ఆలయాల్లో పూజలు నిర్వహిం చారు. అన్నదానాలు, రోగులకు పంపిణీ కార్యక్రమాలు చేప ట్టారు. హ్యాపీ బర్త్‌డే హరీశన్న అంటూ స్వచ్ఛందంగా వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జహీరాబాద్‌లో ఎమ్మెల్యే కొనెంటి మాణిక్ రావు , హత్నూర మండలం దౌల్తాబాద్ తెలంగాణ తల్లి చౌరస్తావద్ద వేడుకల్లో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పాల్గొని కేక్ కట్‌చేశారు. ప్రత్యేకరాష్ట్రసాధన ఉద్యమంలో అలుపెరుగని పోరాటంచేసి రాష్ట్ర సిద్ధించాక కేసీఆర్ సారథ్యంలో ఎన్నో ప్రతి ష్టాత్మక పథకాల అమలులో తనదైన ముద్రవేసుకున్నాడని కొని యాడారు. ఎమ్మెల్యే చింతాప్రభాకర్ , మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర మైనార్టీ నేత మోయిద్‌ఖాన్ హైదరాబాద్‌లో మాజీ మంత్రిహరీశ్‌రావును కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

-సంగారెడ్డి జిల్లా నెట్ వర్క్, జూన్ 3



నారాయణఖేడ్: మాజీ మంత్రి హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్ : మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న మైనార్టీ రాష్ట్ర నేత మోయిద్‌ఖాన్



పటాన్‌చెరు: హైదరాబాద్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఆదర్శరెడ్డి, బిలాపూర్ మాణిక్‌యాదవ్

పటాన్‌చెరు రూరల్ : పెద్ద కంజర్లలో అనాథ ఆశ్రమంలో కేక్ కట్ చేస్తున్న మాస్కులతో బాల హరీశ్‌రావులు

పటాన్‌చెరు రూరల్ : అనాథాశ్రమంలో బాలలకు స్వీట్స్, బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు ఎండీ మెరాజ్‌ఖాన్

ఆర్సీపురంలో హరీశ్‌రావు జన్మదిన వేడుకల్లో బీఆర్ఎస్ నేతలు

అందోల్ : జోగిపేటలో మాజీ మంత్రి హరీశ్‌రావు పుట్టిన రోజు వేడుకలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గుమ్మడిదల: బొంతపల్లిలో కేక్‌ను కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సంగారెడ్డి కలెక్టరేట్ : పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దవాఖానలో అన్నదానం చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు పట్నం మాణిక్యం, యువ నాయకుడు రవితేజ , నేతలు

మాజీ మంత్రి బాగారెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం జహీరాబాద్‌లోని నివాసంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరై నివాళులర్పించారు.

-జహీరాబాద్, జూన్ 3

దంపతుల ఆత్మహత్య.. ముగ్గురు చిన్నారులు ఆగం

మునిపల్లి,జూన్ 3 : తల్లిదండ్రులు ఉరివే సుకొని ఆత్మహత్య చేసుకోవడంతో అభం.. శుభం తెలియని ముగ్గురు చిన్నారులు అనా థలుగా మిగిలిన ఘటన మండల పరిధిలోని పెద్దగోపులారంలో మంగళవారం చోటుచేసు కుంది. మునిపల్లి ఎస్సై రాజేశ్ నాయక్ కథ నం ప్రకారం.. మునిపల్లి మండలంలోని పెద్ద గోపులారం గ్రామంలో బేగరి రమేశ్ (38), అనిత(28) ఇద్దరు మంగళవారం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. భార్యాభర్తలు తరుచూ గొడవ పడుతుండే వారని కుటుంబ సభ్యులు తెలిపి నట్లు ఎస్సై తెలిపారు. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.సంఘటన స్థలాన్ని సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్,కొండాపూర్ సీఐ వెంకటేశ్ సందర్శించారు. అనంతరం మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం సదాశివ పేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. తల్లిదండ్రులు మృతి చెందడంతో అనాథ లుగా మారిన ముగ్గురు చిన్నారులకు ప్రభు త్వం అండగా నిలవాలని కోరుతున్నారు.

ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు

అక్రమ కట్టడాన్ని జేసీబీతో కూల్చివేయిస్తున్న రెవెన్యూ అధికారులు

జిన్నారం, జూన్ 3 : ప్రభుత్వ భూముల్లో రాత్రికి రాత్రే చేపట్టిన అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధి కారులు కూల్చివేశారు. జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని ఆలీనగర్ సర్వేనెంబర్ 27లోని తెలంగాణ కాలనీలో రాత్రికి రాత్రే జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయన్న స్థానికుల ఫిర్యాదులతో రెవెన్యూ యంత్రాంగం కదిలింది. తహసీల్దార్ దేవదాసు ఆదే శాల మేరకు ఆర్ఐ జైప్రకాశ్ నారాయణ సిబ్బందితో కలిసి బేస్ మెంట్ వరకు కట్టిన అక్రమ కట్టడాలను జేసీబీతో నేలమట్టం చేశారు. కాలనీలో 11 వరకు అక్ర మ నిర్మా ణాలు చేపడుతుండగా కేవలం రెండింటిని మాత్రమే నామమాత్రంగా రెవె న్యూ అధి కారులు కూల్చివేతలు చేశారని గ్రామస్తులు వాపోతున్నారు. రెవెన్యూ అధికారుల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్వే నెంబర్ 27లో జరుగుతున్న అక్రమ నిర్మాణా లపై ఇదివరకే పలుమార్లు రెవెన్యూ అధికారు లకు ఫిర్యాదులు చేసినా పట్టి పట్టన్నట్లుగా వ్యవహరిస్తు, తూతూ మం త్రంగా చర్యలు తీసుకుంటున్నారని స్థానికులు చెబుతు న్నారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై ప్రజా వాణి కార్యక్రమంలో జిల్లా ఉన్నాతాధికారు లకు సైతం ఫిర్యాదు చేసినా, కాలనీలో రాత్రి కిరాత్రే అక్రమ నిర్మాణాలు జరుగుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికా రులు స్పందించి విచారణ జరి పి ప్రభుత్వ భూములను కాపాడాలని గ్రామస్తులు కోరు తున్నారు.

భూబాధితులకు న్యాయం చేయండి

కలెక్టర్‌ను కోరిన బీఆర్ఎస్, రైతు నాయకులు

కలెక్టర్ వల్లూరు క్రాంతికి వినతి పత్రాన్ని అందజేస్తున్న రైతులు, బీఆర్ఎస్ నాయకులు

గుమ్మడిదల, జూన్ 3 : ఇండస్ట్రియల్ పా ర్కు కోసం రైతులకు చెందిన అసైన్డ్‌భూము లను తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం నుంచి పరిహారం న్యాయంగా ఇవ్వాలని కలెక్టర్‌ను బీఆర్ఎస్ నాయకులు, రైతులు మొర పెట్టు కున్నారు. మంగళవారం గుమ్మడిదల మండ లానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, మండలాధ్యక్షుడు కొత్త పల్లి ప్రభాకర్‌రెడ్డి, రైతులు కలిసి కలెక్టరేట్‌లో కలెక్టర్ వల్లూరు క్రాంతికి 109 సర్వే నంబర్ అసైన్డ్ భూబాధితులు వినతి పత్రాన్ని అంద జేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావును సోమ వారం కలిసి రైతుల బాధలను తెలియజేయ డంతో ఆయన కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన సూచన మేరకు మంగళవారం గుమ్మడిదల బీఆర్ఎస్ నాయకులు రైతులతో కలిసి కలెక్ట ర్‌ను కలిశారు. రైతులకు న్యాయం చేసేవిధం గా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు రైతులు, బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. మందభా స్కర్‌రెడ్డి, సూర్యనారాయణ, ఆంజనేయులు యాదవ్, చంద్రారెడ్డి, రైతులు నారాయణ యాదవ్, మోహన్, మల్లేశ్, బీరప్ప, భాష య్య, రవీందర్, కిషన్, సత్యనారాయణ, పెంటయ్య ఉన్నారు.

ఫ్లెక్సీల తొలిగింపుపై ఆగ్రహం

రామచంద్రాపురం,జూన్ 3 : మాజీ మం త్రి హరీశ్‌రావు పుట్టిన రోజు సందర్భంగా బీఆర్ఎస్ నేతలు హైదరాబాద్‌లోని బీఆర్ ఎస్ భవన్ వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అయితే ఆ ఫ్లెక్సీలను జీహెచ్ఎంసీ సిబ్బంది రాత్రికిరాత్రి తొలిగించడంపై బీఆర్ఎస్ పటా న్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదర్శ్‌రెడ్డి ఆ గ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉద్యమ నాయ కుడు, ప్రతినిత్యం ప్రజా సమస్యలపై ప్రభు త్వాన్ని ప్రశ్నిస్తున్న హరీశ్‌రావు ఫ్లెక్సీలను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో జీహెచ్ఎంసీ అధికారులు రాత్రికిరాత్రి తొలిగించడం కక్ష సాధింపు చర్య అంటూ మండిపడ్డారు. సీఎం ఫొటోలు, పీసీసీ ఫొటోలు, కాంగ్రెస్ నేతల ఫొటోలతో కూడిన ఫ్లెక్సీలు నెలల తరబడి ఉండొచ్చు కానీ బీఆర్ఎస్ నాయకుల ఫ్లె క్సీలు ఉండకూడదా అంటూ ప్రశ్నించారు.

చోరీయత్నానికి పాల్పడిన నిందితుడికి రిమాండ్

జిన్నారం, జూన్ 3 : ఏటీఎంలో చోరీకి యత్నించిన దుండగుడిని సీసీ ఫుటేజ్ ఆధా రంగా పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించిన సంఘటన బొల్లారం పారిశ్రామిక వాడలో చోటుచేసుకుంది. సీఐ రవీందర్ రెడ్డి తెలిపిన కథనం ప్రకారం.. పారిశ్రామిక వాడలోని బీరప్ప బస్తీలో మహా రాష్ట్రకు చెందిన మాలి గణేశ్ వలస వచ్చి జీవనం కొనసాగిస్తున్నాడు. విలాస జీవితా నికి అలవాటు పడి గతంలో బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్ప డ్డాడు. మంగళవారం తెల్లవారుజామున బీరప్ప బస్తీలోని హెచ్‌డీఎఫ్‌సీ ఏటీఎంలో చోరీకి యత్నించాడు. ఈ క్రమంలో అలా రం మోగడంతో వెంటనే అక్కడి నుంచి పరా రయ్యాడు. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితు డిని 12 గంటల్లోనే పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. ఘట నలో ఏటీఎంలోని నగదు అపహరణకు గురి కాలేదని సీఐ స్పష్టం చేశారు.

భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి

కలెక్టర్ వల్లూరు క్రాంతి

సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి, జూన్ 3 : భూ సమ స్యలు పరిష్కరించేందుకు భూ భారతి అని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం సంగారెడ్డి మండలం ఇస్మాయిల్ ఖాన్‌పేట రెవెన్యూ సదస్సుకు టీజీ ఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలారెడ్డితో కలి సి కలెక్టర్ హాజరై మాట్లాడారు. మంగళవారం నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన సదస్సు లలో రైతు లు దరఖాస్తులు చేసుకొని పరిష్క రించుకోవాలని సూచించారు. ఈ సదస్సులు ఈ రెల 20 వరకు జిల్లా వ్యాప్తంగా జరుగు తాయని, మిగిలిన అన్ని మండలాల్లో ప్రజల వద్దకే రెవెన్యూ నినాదంతో సదస్సులు నిర్వ హిస్తామన్నారు. అన్ని రెవెన్యూ గ్రామాలకు తహసీల్దార్ బృందం వెళ్లి ప్రజల నుంచి భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించి పరిష్కరి స్తుందన్నారు. భూ సమస్యలపై అధికారులు మానవీయ కోణంలో పరిష్కరించాలని, ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో రవీంద ర్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి ఖాసీం బేగ్, తహసీల్దార్ జయరామ్ పా ల్గొన్నారు.

బ్యాంకులు రుణ లక్ష్యాలను చేరాలి

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 3 : బ్యాంకులు ఖాతాదారుల రుణ లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత బ్యాంకు అధికారులను కోరారు. మంగళవారం కలెక్ట రేట్‌లోని సమావేశ మందిరంలో బ్యాంకర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. బ్యాంకర్లు ఖాతాదారుల రుణ లక్ష్యాలను సాధించాలను ఆదేశించారు. కా ర్యక్రమంలో ఎల్డీఎం నరసింహారావు, డీఆ ర్డీఏ పీడీ జ్యోతి, వివిధ సంక్షేమ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.అనంతరం కలెక్టరే ట్‌లోని మినీ సమావేశ మందిరంలో బడి బాట కార్యక్రమంపై నిర్వహించిన విద్యాశాఖ అధికారుల సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యా ర్థుల నమోదు ఎక్కువ శాతం పెంచేలా బడి బాట ఈ నెల 6 నుంచి 19వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సమావేశం లో డీఈవో వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గోవులను తరలించే వారిపై చర్యలు తీసుకోవాలి

సీఐ జక్కుల హనుమంతుకు వినతి పత్రాన్ని అందజేస్తున్న సమితి సభ్యుడు అనందీశ్వర్

జహీరాబాద్, జూన్ 3 : గోవులను అక్ర మంగా తరలించే వారిపై చర్యలు తీసుకోవా లని జిల్లా గోరక్ష సమితి సభ్యుడు ఆనందీ శ్వర్ అన్నారు. మంగళవారం న్యాల్‌కల్ మం డలంలోని హద్నూర్ రూరల్ సర్కిల్ కార్యా లయంలో సీఐ జక్కుల హనుమంతును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్‌ను పుర స్కరించుకొని గోవులు, లేగదూడలను తర లించకుండా చర్యలు తీసుకొని అడ్డుకోవాల న్నారు. మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాల నుం చి తెలంగాణలోకి పశువులను తీసుకువచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసేలా చర్య లు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గోరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

అంబులెన్స్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

సిర్గాపూర్, జూన్ 3 : ప్రజలకు అందుబా టులో ఏర్పాటు చేసిన 108 అంబులెన్స్ ఉచిత సేవలను ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జాన్ షాహీద్, ఈఎంఈ హుస్సేన్ అన్నారు. మంగ ళవారం సిర్గాపూర్ పీహెచ్‌సీని సందర్శించి స్థానికంగా ఉన్న 108 అంబులెన్స్ వాహ నాన్ని వారు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా అంబులెన్స్‌లోని ఎమర్జెన్సీ మెడిసిన్, బీపీ మిషన్, స్టాక్ తదితర వాటిని పరిశీలిం చారు. బాధ్యతతో ప్రజలకు సకాలంలో ఎమ ర్జెన్సీసీ సేవలను అందించాలని ఈఎంటీ గురప్ప, పైలెట్ అశోక్‌లను అధికారులు సూ చించారు.

డ్రైవర్‌కు మూడు నెలల జైలు

కొండాపూర్,జూన్ 3 : అతివేగంగా అజా గ్రత్తగా వాహనాన్ని నడిపి ఒక నిండు ప్రాణా న్ని బలిగొన్న తుఫాన్ వాహన డ్రైవర్‌కు మూడు నెలల జైలు రూ.వెయ్యి జరిమానా విధించినట్లు మంగళవారం కొండాపూర్ ఎస్సై భరత్‌రెడ్డి తెలిపారు. నిందితుడు సంగా రెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలం రుక్మాపూర్ తాండాకు చెందిన రవీందర్ చవాన్‌కు సంగా రెడ్డి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి దుర్గారాణి మూడు నెలల జైలు, రూ.వెయ్యి జరిమానాను విధిస్తు తీర్పునిచ్చారు. తన భర్త మరణానికి కారణమైన అట్టి వాహన డ్రైవర్‌పై చట్ట రీత్యా తగు చర్యలు తీసుకోవా లని ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్‌హెచ్‌వో చల్ల రాజాశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నిందితుడిని కోర్టులో ప్రవేశ పెట్టారు. కేసు పూర్వపరాలను పరిశీలించి నిందితునికి జైలు శిక్ష విధించారు.

దారిదోపిడీ దొంగల అరెస్టు

అందోల్, జూన్ 3 : దారిదోపిడీకి పాల్ప డుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు జోగిపేట సీఐ అనిల్ కుమార్ మంగళవారం తెలిపారు. ఈ మేరకు కార్యాలయంలో ఎస్సై పాండు గౌడ్‌తో కలిసి సమావేశంలో వివరాలు వెల్లడించారు. గత నెల 28న అల్మాయిపే ట్‌లో నివాసముండే ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన రవినేశ్‌కుమార్, అమర్‌పాల్ అల్మాయిపేట్ కు వెళ్లేందుకు జోగిపేటలో ఆటోలో బయ లు దేరారు. వీరు వెళ్తున్న ఆటోలో చౌట కూర్ మండలం శివంపేట్‌కు చెందిన శ్రీ కాంత్, వడ్డే కుమార్, ఉప్పుసాయి, మక్కని నవీన్, రంగంపేట్‌కు చెందిన అనిల్ ఐదు గురు వ్యక్తులు కూడా ఎక్కారు. వీరంతా ముందుగా అనుకున్న ప్లాన్ ప్రకారం ఆటో ను సంగుపేట అండర్‌పాస్ నుంచి మాసా న్‌పల్లి వైపుకు తీసుకు వెళ్లి ఫోన్, ఇతర వస్తు వులు లాక్కెళ్లారు. దీంతో బాధితులు పోలీ సులకు ఫిర్యాదు చేయగా, మంగళవారం వాహనాల తనిఖీలో భాగంగా అనుమాన స్పదంగా తీరుగుతున్న ఐదుగురు వ్యక్తు లను అదుపులోకి తీసుకొని అరెస్టుచేసి రి మాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

బీఆర్ఎస్ నేతల రక్తదానం

జహీరాబాద్, జూన్ 3 : హైదరాబాద్‌లో ని ఈఎస్ఐ దవాఖానలో అత్యవసర పరిస్థి తిలో చికిత్స పొందుతున్న మహిళ అపరేష న్‌కు బీఆర్ఎస్ నాయకులు రక్తదానం చేశారు. మంగళవారం హైదరాబాద్ ఎర్రగ డ్డలోని ఈఎస్ఐ దవాఖానలోని చెట్ల వెంక టపూర్‌కు చెందిన నరసమ్మ అనే మహిళకు వెన్నుముక్క, మెడ విభాగాలకు అత్యవస రంగా అపరేషన్ చేసేందుకు రక్తం అవస రరం వచ్చిందన్నారు. జహీరాబాద్‌కు చెం దిన బీఆర్ఎస్ నాయకులు బరూర్ ద త్తాత్రి, రమేశ్, శ్రీనివాస్, రవికృష్ణ ఎర్రగడ్డ లోని ఈఎస్ఐ దవాఖానకు వెళ్లి మహిళా అపరేషన్ కోసం రక్తదానం చేశారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రా వు పుట్టినరోజు సందర్భంగా ఎదోఒక సేవ చేయాలనే తమ కోరిక మేరకు మహిళ ఆపరేషన్‌కు రక్త దానం చేశామని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.

పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలి

పుల్కల్, జూన్ 3 : పెండింగ్ కేసులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ సూచించారు. మంగళ వారం పుల్కల్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీచేశారు. జోగిపేట సీఐ అనిల్ కుమా ర్, పుల్కల్ ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులపై ప్రభుత్వం మొండి వైఖరి

సంగారెడ్డి, జూన్ 3 : రాష్ట్ర రోడ్డు రవా ణా సంస్థలో విధులు నిర్వహిస్తున్న కార్మికు లకు ప్రభుత్వం వేతన సవరణపై తీపి కబురు చెబుతుందని ఆశించిన కార్మికులకు మొండిచెయ్యి చేపించిందని టీజేఎంయూ రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి మంగళవారం ప్రభుత్వంపై మండిపడ్డారు. రాష్ట్ర ఆవత రణ దినోత్సవం రోజు తీపి కబురు వస్తుం దని ఆశించిన కార్మికులందరికీ నిరా శే మిగి లిందన్నారు. రేపు జరగబోయే మంతివర్గ సమావేశంలో కార్మికుల వేతన సవరణ, ప్రభుత్వంలో వీలినం, యూనియన్ల పున రుద్ధరణపై ప్రకటన చేసి సమన్యాయం పా టించాలని ప్రభుత్వాన్ని కోరారు.

నేడు కంది జైల్‌లో మామిడి పండ్ల వేలం

కంది, జూన్ 3 : కంది సెంట్రల్ జైల్ లోని మామిడితోటలో పండిన పండ్లకు ఈ నెల 4న వేలం పాట నిర్వహించనున్నట్లు జైల్ పర్యవేక్షణ అధికారి సంతోయ్‌రాయ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఉద యం 11 గంటలకు వేలం పాట ప్రారంభ మవుతుందని, ఆసక్తి గల వారు రూ. 5వేల డీడీ కట్టి వేలం పాటలో పాల్గొనాలని సూచించారు. వివరాలకు 949 463215 9, 9494632158 ఫోన్ నంబర్లను సంప్ర దించాలని కోరారు.

పెచ్చులూడుతున్న కార్యాలయం పైకప్పు

కంగ్టి, జూన్ 3 : అనునిత్యం ప్రజల రాక తో రద్దీగా ఉండే కంగ్టి పంచాయతీ కార్యా లయంలో పైకప్పు పెచ్చులూడడంతో ప్రజ లు భయాందోళన చెందుతున్నారు. పదేండ్ల కింద రూ.10 లక్షల నిధులతో నిర్మించిన పంచాయతీ కార్యాలయం ప్రస్తు తం శిథి లావస్థకు చేరింది. ప్రస్తుతం కార్యాలయ పైకప్పు పెచ్చులూడడంతో ప్రజలు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి పైకప్పు భాగంలో రిపేరు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

ట్రాక్టర్ డ్రైవర్ మృతి

రాయికోడ్, జూన్ 3 : ప్రమాదవశాత్తు ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందిన సంఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై నారాయణ కథనం ప్రకారం.. మండల పరిధిలోని సింగితం గ్రామానికి చెందిన మ్యాదరి నాగేశ్ ట్రాక్టర్ డ్రైవర్. ఇదే గ్రామా నికి చెందిన లక్షయ్య వద్ద కట్టెలు తెచ్చేం దుకు కర్చల్ గ్రామానికి వెళ్లాడు. ఇంతో లోనే ట్రాక్టర్ చెడిపోవడంతో రాయికోడ్ నుంచి ట్రాక్టర్ మెకానిక్‌ను పిలిచి రిపేర్ చేస్తున్న సమయంలో ట్రాక్టర్ నాగేశ్‌పై పడింది. దీంతో తీవ్ర గాయాలైన నాగేశ్‌ను చికిత్స నిమిత్తం హైదరాబాద్ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.